**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,
తేది : 13 నవంబర్, 2017.

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : విచ్చలవిడి డ్రగ్ మాఫియా ప్రజల ప్రాణాలతో చెలగాటం నివారణ చర్యల నిమిత్తం..**

రాష్ట్రంలో డ్రగ్ మాఫియా వేళ్లూనికుని ప్రజల ప్రాణాలతో చెలగాట మాడుతున్నది. రోగులకు ఆపరేషన్ తదనంతరం నొప్పుల నివారణకు వాడాల్సిన లైసెన్సు పొందిన మందుల స్థానంలో నకిలీ మందులను విక్రయిస్తున్న ముఠాలు రాష్ట్రంలోని దాదాపు అన్ని జిల్లాలకు విస్తరించి ఉన్నది వార్తలు వరుసగా రోజుల తరబడి వస్తున్నాయి.

పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, బెంగుళూరు, బళ్లారి, హైదరాబాదుల నుంచి మన రాష్ట్రంలోకి ప్రవేశిస్తున్నట్లు పరిశీలకులు పేర్కొన్నారు. క్రిష్ణాజిల్లాలో గత 3రోజుల్లో డ్రగ్ అధికారులు రూ. 8లక్షల విలువ చేసే మందులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు.

గుంటూరు నగరంలో దుర్గా మెడికల్ ఏజన్సీలో జాన్సన్ కంపెనీ తయారు చేసే లైసెన్స్‌డ్ మందులకు బదులు నకిలీ మందులు అల్ట్రాసెట్, పాంటాసిడ్–40ఎంజి, పాంటాసిడ్ డిఎస్ఆర్, క్లైమోరాల్‌ఫోర్టె, స్కిన్‌లైట్‌క్రీమ్, మేలకేర్ ఆయింట్‌మెంట్ (5రకాల మందులు)లను పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకున్నారు. ఈ ఏజెన్సీద్వారా ఎ.పి.లోని దాదాపు అన్ని జిల్లాలకు, అలాగే నంద్యాల బళ్లారి కేంద్రంగా రాయలసీమ జిల్లాలకు చేరుతున్నాయి. నర్సరావు పేట, చిత్తూరు, నెల్లూరు, కడప, గుంటూరు ప్రాంతాలలో ఈ నకిలీ మందుల బెడద ఎక్కువగా ఉన్నట్లు వార్తలు వచ్చాయి. లైసెన్సుడ్ మందులు వాడితే కొద్ది శాతం మాత్రమే లాభాలుంటాయి. నకిలీ మందుల ద్వారా 50 నుంచి 60శాతం పైగా లాభాలుంటాయన్న కారణంతో మాఫియా ఈ దుర్మార్గానికి పాల్పడుతున్నది. ఈ మందుల వాడకం వల్ల కిడ్నీలు చెడిపోవటం, ఇతర దుష్పరిణామాలు సంభవిస్తాయని వైద్యులు చెబుతున్నారు.

8రకాల లైసెన్సుడ్ కంపెనీలను పోలిన నకిలీ మందులను ఇప్పటికవరకూ స్వాధీనం చేసుకున్నారు. ఈ మందుల్లో అత్యవసరపరిస్థితుల్లో వాడే మందులు కూడా ఉన్నాయి. మందుల ఏజన్సీలు, దుకాణాలకు లైసెన్స్‌లు ఉంటాయి. డ్రగ్ ఇన్స్‌పెక్టర్ల పర్యవేక్షణ ఉంటుంది. ఇలాంటి చోటే మాఫియా తీవ్రస్థాయిలో విస్తరించి ఉంటే ఏ మాత్రం పర్యవేక్షణ లేని కార్పొరేటు ఆసుపత్రుల్లో వినియోగిస్తున్న ఐ.పి. ఫార్మసీ (ఇన్‌పేషంట్)లలో ఎన్ని అవకతవకలు జరుగుతున్నాయో నన్న ఆందోళన వ్యక్తమవుతున్నది. అధికార పార్టీ మద్దతు లేకుండా ఇంతటి దందా ఎలా కొనసాగు తుంది? అన్న అనుమానాలు ప్రజల్లో ఉన్నాయి.

రాష్ట్రంలో కొనసాగుతున్న డ్రగ్ మాఫియాను అరికట్టడానికి, కార్పొరేట్ ఆసుపత్రులలో పర్యవేక్షణను కూడా చేపట్టాలి. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్ మాఫియాను అరికట్టడానికి నిర్ధిష్ట చర్యలు ప్రభుత్వం ప్రకటించాలి. కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఇ.పి. ఫార్మసీకి లైసెన్సింగ్ విధానాన్ని అమలు పరచాలి.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి